**"भद्रं कर्णेभिः शृणुयाम भद्रं पश्येमाक्षिभिः ॥"**

अर्थात् 'हम कानों से कल्याणमय वचन सुनें, नेत्रों से कल्याण ही देखें।' कान मनुष्य से भिन्न जीवों को भी प्रदान किए गए हैं; वे भी मधुर स्वर से मुग्ध हुआ करते हैं। बाँसुरी की तान सुनकर मृग भी कुलाँचें भरना भूल जाता है। अन्तर केवल इतना है कि मृग या अन्य पशु-पक्षी गीतों के अर्थ समझने में सर्वथा असमर्थ हैं।

मधुर स्वर तो गणिका अथवा नर्तकी भी सुनाती हैं, जिनके सम्पर्क में आकर बड़े-बड़े मन्त्री तथा उच्चाधिकारी इस कलियुग में अपार आनन्द का अनुभव करते हैं। केवल विवेकी पुरुष समझ पाते हैं कि गणिकाओं के कामोद्दीपक गीतों के श्रवणार्थ हो हमें ये कर्ण प्रदान नहीं किये गए हैं। इसी प्रकार नेत्र भी हमें रूप-लावण्य पर मुग्ध होकर अनर्थ करने के लिए प्रदान नहीं किये गए।

यदि कोई हमें किसी साधु-महात्मा से मिलने को चलने के लिए कहे तो हम उसके लिए तुरन्त हीतैयार नहीं हो जाते, न उनके विषय में कोई अच्छी धारणा ही रखते हैं। हम समझते हैं कि वे तो अर्द्धनग्न रहते हैं, जन-साधारण को ऐसी-ऐसी बातें करने को कहते हैं जो कि अत्यन्त कठिन होती हैं; सर्वाधिक वें लोग भोग से मुख मोड़कर योग की ओर अपना मुख करने के लिए प्रेरित करते हैं। इन बातों का मन में विचार करके किसी ज्ञानी-ध्यानी से अथवा किसी साधु-सन्त से मिलने के प्रस्ताव को हम सहसा स्वीकार नहीं कर पाते।

हमारी इच्छा सुन्दर महल में वास करने, आधुनिक ढंग की मोटर-गाड़ियों में बैठकर छात्रा करने, सुन्दर वस्त्र धारण करके अपनी धाक जमाने की होती है।

किन्तु क्या हम यह निश्चित कह सकते हैं कि यदि हमारी इच्छाएं पूर्ण हो जाएँगी तो हम सुखी हो जाएँगे ?-कदाचित् नहीं; क्योंकि इच्छाएँ कभी पूर्ण नहीं होतीं। वे निरन्तर बढ़ती रहती हैं। तदपि, जिन्होंने ज्ञानी एवं सन्त पुरुषों के सदुपदेश को सुना, उन्हें सुख ही सुख मिला।

कुछ वर्ष पूर्व सलेही नामक एक ऐसे व्यक्ति का पता चला है जिसकी आयु १६५ वर्ष बताई जाती है। इस आयु में भी वह व्यक्ति १०-१२ मील पैदल चलकर बाज़ार के साधारण कार्य करता है। उसका कहना है कि उसने कभी मदिरा का स्पर्श तक नहीं किया। ऐसे व्यक्ति का पता लगने पर उसके असंख्य दर्शनार्थियों को ईरान के पहाड़ों पर चढ़ना पड़ा, अनेक नदी-नालों और झीलों को पार करना पड़ा।

इस प्रकार का जीवन जन-साधारण की दृष्टि में असम्भव होता है। ऐसे व्यक्तियों को जंगली और असभ्य समझा जाता है। किन्तु उस व्यक्ति कोदेखकर अब लोग समझने लगे हैं कि उन असभ्य समझे जानेवाले व्यक्तियों में कितनी शारीरिक और मानसिक शक्ति होती है।

ईरान के वे वृद्ध सज्जन अपनी विद्यमानता से संसार को सजग कर रहे हैं कि जिस व्यक्ति ने मांरा-मदिरा का स्पर्श न किया हो, सात्त्विक जीवन-यापन किया हो, उसे वैदिक परम्परा की उपज ही मानना चाहिये।

वैदिक काल में आर्यजन सूर्य, चन्द्रमा, विशाल मैदानों, नदियों, तालाबों, पहाड़ों एवं वनों से प्रीति का नाता जोड़ते थे। वे प्रकृति के पुत्र थे, अतः जीवन के आनन्द का अनुभव करने में असमर्थ नहीं थे।

सभ्यता तो हमें दूर ले-जाकर फैंकती है। उस सभ्यता के परिवेश में हमारा जीवन कृत्रिम हो जाता है। यदि हमें मोटरगाड़ी में बैठनेकी आदत पड़ जाय, तो फिर हम दो डग भी पैदल चलने के लिए तैयार नहीं होते।

यदि अपने जीवन में व्याप्त कृत्रिमता को हमें दूर करना है तो हमें पुराने उपदेश में यौवन, ताज़गी पाकर उसके अनुकूल अपना आचरण करना चाहिये।

ऋषि का नाम लेकर भी कई भाई इस युग की सभ्यता का शिकार बन रहे हैं। उन्हें अन्य लोगों को वेद की ओर झुकाना चाहिये था, किन्तु आज वे स्वयं ही आधुनिकता के प्रवाह में बहे जा रहे हैं! यदि उन्हें किसी प्रकार की विद्या अथवा ज्ञान-प्रचार के लिए धन की आवश्यकता होती है तो वे मीना बाज़ार लगार धन-अर्जन करने को उद्यत हो जाते हैं। इस प्रकार के बाज़ार विदेशी शासक लगाते थे, किन्तु इसमें उनका उद्देश्य हमारे समाज को गिराना होता था और अपने उस उद्देश्य में उन्हें सफलता भी मिलती थी। किन्तु वर्तमान में हम स्वयं अपने लिए ही उस प्रकार के आयोजन करके गर्त में गिरने को उद्यत हो रहे हैं। अपने प्रति स्वयं ही षड्यन्त्र रच रहे हैं।

हमें कोई 'लकीर का फ़कीर' न समझ बैठे, इस दोष से मुक्त होने के लिए हम पाश्चात्य देशों के रीति-रिवाज, रहन-सहन आदि का अन्धानुकरण करने लगते हैं। पहले हम कहा करते थे कि वेद ज्ञान-विज्ञान से परिपूर्ण हैं, मगर आज हम भी यही कहने लगे हैं कि वैज्ञानिक युग तो अब आया है; इस वैज्ञानिक युग के अनुकूल हमें स्वयंको ढालना है।

जिन ऋषियों के पास अपार ज्ञान था, वे विज्ञानवेत्ता भी थे। स्वर्गीय डॉ. राघवन ने, जो किसी समय मद्रास विश्वविद्यालय में प्राध्यापक थे, अपने देहन्त सेकुछ वर्ष पूर्व जिन्होंने मौरिशस की भी यात्रा की थी, हमारे प्राचीन ग्रन्थों का उल्लेख करके यह सिद्ध किया है कि रामायण के युग में यन्त्र-ध्वजा, 'उपलयन्त्र' जिससे बाण फेंकते थे, महाभारत-काल में मत्स्य-यन्त्र, 'अश्म-यन्त्र' जिससे पत्थर प्रक्षिप्त किये जाते थे, अर्थशास्त्र के युग में यन्त्र-युक्त सोपान, भोज-काल में उड़न-रथ, सिकन्दर के आक्रमण के समय वायव्यास्त्र, जैन-आगमों के काल में अश्वहिहीन रथ, आदि का निर्माण होता था। इतना ही नहीं, अपितु चीनियों के एक प्राचीन ग्रन्थ में यह उल्लेख मिलता है कि भारतीय उड़ती सीढ़ियों

से काम लेते थे । ९वीं अथवा १०वीं शती के बुद्ध स्वामी ने आकाश-यन्त्र का उल्लेख किया था । रानी विजया एक बार मयूर-यन्त्र का उल्लेख किया था । रानी विजया एक बार मयूर-यन्त्र में बैठी थी, जो कि उड़ता था । क्षेमेन्द्र ने ऐसे विमान का वर्णन किया है जिसमें हज़ार यात्रियों के लिए जगह थी । प्रसिद्ध लेखक फिलॉस्ट्रेहुस ने कई बार अपने ग्रन्थ में ब्राह्मणों का नाम लिया था और बताया था कि वे यन्त्र बनाना जानते थे ।कुछ यूरोपियों ने यहाँ तक लिखा है कि बारूद का निर्माण पहले चीन में नहीं, अपितु भारत में हुआ था । यदि भारत में यन्त्रों का प्रचलन न होता तो गीता में यह उल्लेख किस प्रकार आता-

**''ईश्वर सर्वभूतानां हृद्देशेर्जुन तिष्ठति । भ्रामयन् सर्व भूतानि यन्त्रारूढानि मायया ।।''**

सब युग समान नहीं रहते । उत्थान के उपरान्त पतन आता है । १८५९ वर्ष में समस्त संसार को स्मरण कराया गया था कि इस वर्ष नवम्बर मास में डार्विन के युगान्तरकारी विकासवाद के सिद्धान्तवाले ग्रन्थ को प्रकाशित हुए १०० वर्ष पूर्ण होनेवाले हैं ।

सामान्यतया यह माना जाता है कि मनुष्यका जैसा रूप हम आज देखते हैं, प्रारम्भ में यह इस प्रकार का नहीं था । क्रमिक विकास के उपरान्त ही मनुष्य ने यह रूप प्राप्त किया है । इसी से यह सिद्धान्त भी प्रतिपादित होने लगा कि मनुष्य प्रारम्भिक अवस्था में सभ्य था, कालान्तर में शनैःशनैः उसका पतन हुआ है ।

अनेक तथाकथित भारतीय विद्वान् भी इस विकासवाद के सिद्धान्त के अन्ध-समर्थक बन गए । वे यह मानने के लिए उद्यत नहीं कि प्राचीन भारत की जो सभ्यता थी, वह उच्चकोटि की थी । खोज होती रही और पिछले दिनों पता चला कि 'बेसल में प्राकृतिक इतिहास के संग्रहालय के क्यूरेटर प्रोफ़ेसर जोहोसहरजल ने मानव का । करोड़ २० लाख वर्ष पुराना ढाँचा खोज निकाला है । अभी तक मानव के इतने पुरातन होने का प्रमाण नहीं मिला था । यह ढाँचा २ अगस्त को ग्रो सेटो के समीप बेसिनाली में कोयला खान की गैलरी में भूमि से ६०० फुट नीचे मिला ।'

प्रोफ़ेसर महोदय का कहना था कि मानव-शरीर-विज्ञान के क्षेत्र में यह खोज बहुत महत्त्वपूर्ण है और इससे मेरा यह कथन सिद्ध हो जाता है कि मानव प्रारम्भ में भी मानव ही था, कभी भी बन्दर नहीं था । मानव का प्रारम्भ, जैसी कि पाश्चात्यों की मान्यता है, १० लाख वर्ष पूर्व ही नहीं, अपितु इससे कहीं अधिक पहले हुआ था ।

डार्विन यह सिद्धान्त प्रतिपादित करता है कि बलवान् बलहीन को पछाड़ता है । इस प्रकार वह करोड़ों वर्षों से एक-दूसरे को नष्ट करता आ रहा है । इस सिद्धान्तानुसार तो अब तक किसी भी बलहीन का अस्तित्व रहना ही नहीं चाहिए था; किन्तु देखने में यही आ रहा है कि आज भी इस संसार में दुर्बल से दुर्बलतर जीव भी विद्यमान हैं ।

डार्विन से उधार में लिया विकासवाद का यह सिद्धान्त नास्तिकों ने अपनी नास्तिकता का प्रचार करने के लिए शस्त्र के रूप में प्रयुक्त किया । कहा जाता है कि डार्विन नास्तिक नहीं था, ठीक उसी प्रकार जिस प्रकार कि फ्रेंच लेखक वोल्तेर नास्तिक नहीं थे । किन्तु, डार्विन के शिष्य तो गुरु से भी आगे बढ़ गए ।

भारत आदि देशों में कभी अंग्रेजों का राज्य था । उन विदेशी शासकों को डार्विन के सिद्धान्त से बल मिला, क्योंकि जब विकासवाद का प्रसार होगा, तभी तो अत्याचारी कह सकेंगे कि हम बलहीन जनों की रक्षा कर रहे हैं ।

डार्विन और उसके अनुयायियों ने कहा कि यदि किसी प्राणी का कोई अंग घिसने लग जाय तो कुछ समयोपरान्त वह अंग उसके शरीर में नहीं रह पाएगा ।

इसके आधार पर अनेक अनुसन्धान कर्ताओं ने पीढ़ियों तक चूहों की पूँछ काटकर अनुसन्धान करने का यत्न किया, किन्तु असफलता ही हाथ लगी । असंख्य पीढ़ियों की पूँछ काटने के बाद भी चूहों को डार्विन का सिद्धान्त पुच्छविहीन नहीं बना सका । प्रमाण के न मिलने पर भी, विकासवादी इस सिद्धान्त पर अभी भी अड़े हुए हैं । लोग अन्धविश्वासी बनकर विकासवाद की प्रशंसा करते हैं । वे धर्म से विमुख होते जाते हैं और संकल्प करना व्यर्थ मानते हैं ।

पाश्चात्यों का अन्धानुकरणकरनेवाले भारतीय यह वैदिक प्रार्थना नहीं करते-

**''वेद-वाणी हमें पवित्र करे ।''** (ऋ १-३-१०)

जब ऋषियों ने कहा था कि शरीर के अंग-अंग से उत्तम कार्य किया जाय, तब उन्होंने यही कहना चाहा था कि मुख मिला है तो उससे उत्तम वाणी निकले; ऐसा न हो तो मनुष्य मुखवाला रहने पर भी गूँगा ही रहेगा । कर्णवाला होने पर भी वहवेद-वाणी-सदृश उत्तम वाणी न सुने तो उससे तो वह बहरा ही उत्तम है जो कम-से-कम बुरा भी नहीं सुनता । पाँव के होते हुए जो जाकर श्रेष्ठ कार्य में सम्मिलित नहीं होता, उससे तो यही अच्छा है कि वह पंगु हीहो । नेत्रवान् होने पर भी जो दर्शनीय दृश्य न देखकर विलासिनी नर्तकियों को नाचते-गाते और नखरे करते देखना चाहता है, उससे तो अन्धा ही भला ! ज्ञान और कर्मेन्द्रियाँ हमें इस कारण नहीं प्राप्त हुई कि हम उनका दुरुपयोग करें ।

---

*...पृ. ८ का शेष...*

**सूते इति असूः, ताम् अस्वम् । 'अश्वां' पाठ मानें तो अश्वा का अर्थ घोड़ी होता है, खच्चरी नहीं और घोड़ी सुप्रसवा होने का प्रतीक है, न कि अप्रसवा होने का ।**

**२०) 'नमो रूराय च्यवनाय नोदनाय धृष्णवे' अथर्व. ७.११६ दो मन्त्रों का सूक्त है, जिसमें उष्णज्वर, शीतज्वर, दो दिन छोड़ कर आने वाला ज्वर आदि ज्वरों को दूर से ही नमस्कार करते हुए यह भावना व्यक्त की गयी है कि हम इन्हें निश्चय ही नष्ट कर देंगे । इस पर कौशिककृत विनियोग यह है- सब ज्वरों को दूर करने के लिए ज्वरग्रस्त की शय्या के नीचे सिरकियों से कसे हुए एक मेंढक को नीले-लालदो सूत्रों से बाँध कर रख दे और ज्वरग्रस्त के ऊपर इस सूक्त की दोनों ऋचाओं के द्वारा अभिमन्त्रित जल के छीटे दे । कह सकते हैं कि मेंढक में ज्वर के चले जाने का संकेत मन्त्र में भी आया है- यो अन्येद्युरु भयद्युरभ्येतीमं मण्डूकमभ्येत्वव्रतः (मन्त्र २) । पर यहाँ मण्डूक शब्द प्रयुक्त हुआ है, जिसका अभिप्राय मण्डूकपर्णी आदि किसी ओषधि से है । यदि मेंढक में ज्वर को हरने की क्षमता होती तो वर्षा ऋतु में, जबकि आस-पास मेंढक ही मेंढक रहते हैं, यह रोग न फैलता । कौशिक ने मन्त्र में मण्डूक शब्द देखकर उपर्युक्त टोटके का अविष्कार कर लिया है ।**

इस प्रकार के टोटके कौशिकसूत्र में भरे पड़े हैं, जिनका मन्त्रार्थ के साथ कोई सम्बन्ध नहीं है । अनेक विनियोग मारण, उच्चाटन, वशीकरण, कृत्यानिर्हरण, अभिचार, मणि-बन्धन आदि परक भी हैं । ऐसा प्रतीत होता है कि कौशिक एक तान्त्रिक था, जिसने अथर्ववेद का उपयोग अपनी तन्त्रविद्या के प्रचार के लिए किया । परवर्ती सायण आदि विद्वान् बिना देखे-भाले उसी का अन्ध अनुकरण करते रहे ।

वस्तुतः पूर्वकृत विनियोगों का वेद के साथ कोई नित्य सम्बन्ध नहीं है । कौशिक ने भी एक-एक सूक्त पर कई-कई विनियोग लिखे हैं तथा इतर आचार्यों ने उनसे भिन्न स्वतन्त्र ही विनियोग दिखाये हैं । अतः स्वामी दयानन्द की परख-कसौटी के अनुसार वे ही विनियोग मान्य हैं जो युक्तिसिद्ध एवं वेदादिप्रमाणानुकूल हों तथा मन्त्रार्थ से सम्पुष्ट होते हों ।

# సంక్షిప్త సత్యార్థ ప్రకాశము ప్రథమ సముల్లాసము

పం.॥ ధూళిపేట రాజరత్నాచార్యులు

## మంగళాచరణము

సమస్త శుభకార్యముల కారంభమున 'ఓమ్' అనునామము స్మరించుకొనవలెను. ఓమ్ అనునది పరమాత్ముని నామము. గ్రంథారంభ మునను 'ఓమ్' వ్రాయఁదగును. 'అథ' శబ్దము కూడ గ్రంథారంభమందు ఋషిమునులు వ్రాయుచుండిరి. కాని ఆధునిక గ్రంథము లందు శ్రీగణేశాయనమః, సీతారామాభ్యాం నమః, రాధాకృష్ణాభ్యాంనమః, శ్రీ గురుచరణా భ్యాంనమః ఇత్యాది వచనములు మంగళా చరణముగా జూడబడుచున్నవి. వేదశాస్త్ర విరుద్ధములగుట వలన బుద్ధిమం తులు వీని మిథ్యయనియేభావింతురు. కాన 'ఓమ్ లేక 'అథ' అను శబ్దములనే గ్రంథారం భమున వ్రాయఁదగును.

## పరమాత్ముని నిజనామము

'ఓమ్' అనునది పరమేశ్వరుని సర్వోత్తమ నామము. ఏలన ఈ యొకేనామ మందు పరమేశ్వరుని అనేక నామములు ఇమిడి యున్నవి. కఠోపనిషత్తునందు ఏప్రాప ణీయ ప్రభువును వేదములన్ని కొనియాడు చున్నవో, ఎవనిబొందుటకు తపస్సంపన్నులు బ్రహ్మచర్య నియమములను పాలించు చుందురో, అతనీ నామము 'ఓమ్' అని. వ్రాయఁబడియున్నది. ఇటులే వాదాల శాస్త్రము లందు పరమేశ్వరుని ప్రధాన నిజనామము 'ఓమ్' అనియే చెప్పబడు చున్నది.

## పరమేశ్వరుని నామముల సంఖ్య

సత్యార్థ ప్రకాశమందలి ప్రథమ సము ల్లాసమందు పరమాత్ముని వందనామములు వ్రాయఁబడినవి. కాని ఆ నామములే గాక పరమాత్మునికి అసంఖ్యానామములు గలవు ఏలన పరమేశ్వరుడు అనంతగుణ, కర్మస్వభావ సంపన్నుడు. కాన నతనినామములు గూడ అనంతములు గలవు. ప్రతి నామము పరమేశ్వరుని యొకానొక గుణమునో, కర్మనో, స్వభావమునో బోధించును. కాన నా పరమేశ్వ రుని వంద నామములు సముద్ర మందొక బిందువంటి వననగును. ఎందుకన వేదాది శాస్త్రములందు పరమేశ్వరుని అసంఖ్య నామములు వ్యాఖానింపఁబడి యున్నవి.

## అగ్ని మున్నగు నామార్థముల పరిచయము

'ఓమ్' మరి 'అగ్ని' మున్నగు నామముల నుండి ముఖ్యార్థమందు పరమేశ్వరుఁడే గ్రహింపఁబడును. కాని 'ఓమ్' అనునది కేవలము పరమాత్ముని నామము. ఇఁక అగ్ని మున్నగు నామముల నుండి పరమేశ్వరుడు గ్రహింపఁబడుటకు ప్రకర ణము, విశేషణమును నియామకములై యుండును. ప్రకరణము - ఒకడు తన భృత్యుని సైంధవమును తెమ్మన్నప్పుడు అతడు ప్రకరణ మనగా సమయమును తిలకించ వలెను. సైంధవమునకు రెండర్థములు గలవు. ఒకటి గుఱ్ఱము, రెండవది లవణము. యజమానుని గామన సమయమయ్యె నేని గుఱ్ఱమును, భోజన సమయమేని లవణమును తెచ్చుట యుచితము. అట్లిగాక గమన సమయమందు లవణమును, భోజన సమయ మందు గుఱ్ఱమును దెచ్చెనేని అతని యజమాని కృద్ధుడై నీవు మూర్ఖుడవు - గమన సమయ మందు లవణమును, భోజన సమయమందు గుఱ్ఱమును దెచ్చుట వలన ప్రయోజనమేమి కలదు ? నీవు ప్రకరణజ్ఞుడవు కావు. ఏ సమయమందేది తేవలెనో దానినే తెచ్చి యుందువనును. ఏ యర్థము నెక్కడ గ్రహించ వలెనో ఆ యర్థము నక్కడ నట్లే గ్రహించదగునని దీనినుండి సిద్ధమైనది. దీనినే ప్రకరణమందురు.

ఇవ్విధముగనే స్తుతి ప్రార్థనోపాసనము లెక్కడ వ్రాయఁబడి యుండునో అట్లే సర్వజ్ఞ- శుద్ధ వ్యాపక - సనాతన-సృష్టికర్తాది విశేషణము లెక్కడ వ్రాయబడి యుండునో అక్కడ అగ్ని మున్నగు నామముల నుండి పరమేశ్వరుడు గ్రహింపఁబడును. ఇఁకనెట ఉ త్పత్తి-స్థితి-ప్రళయాది సంబంధ ముండునో అట్లే అల్పజ్ఞ-జడ దృశ్యాది విశేషణములు వ్రాయబడి యుండునో అట అగ్ని మున్నగు నామముల నుండి పరమేశ్వరుడు గ్రహింప బడడు. ఏలన నతడు ఉత్పత్తి మొదలగు వ్యవహారములకతీతుడు.

ఇటులే సర్వజ్ఞాది విశేషణము లున్నచోట పరమేశ్వరుడని, ఇచ్ఛాద్వేష ప్రయత్న సుఖదుఃఖ అల్పజ్ఞాది విశేషణ ములున్న చోట జీవుడని అర్థము చేసుకొన వలెను.

## పరమాత్ముని నామములు సార్థకములు

లోకమందు దరిద్రాదులకు ధనపతి మున్నగు నామములు నిరర్థకములై యుండు నట్లు పరమాత్ముని యేనామమైనను నిర్థకము కాదు. పరమాత్ముని నామములు కొన్నిచోట్ల నతని గుణములను, కొన్నిచోట్ల నతని కర్మలను, కొన్ని చోట్ల నతని స్వభావ ములను బోధించు నని దీనినుండి సిద్ధమైనది. కాన 'ఓమ్' మున్నగు నామము లన్ని సార్థకములు. స్వప్రకాశకుడగుట వలన 'అగ్ని'. విజ్ఞాన స్వరూపుడగుటవలన 'మను' అందరిని పాలించువాడును పరమైశ్వర్య వంతుడు నగుట వలన 'ఇందు', జీవనాధారుడ గుట వలన 'ప్రాణ' నిరంతరము వ్యాపకుడగుట వలన పరమేశ్వరుడు 'బ్రహ్మ' అని బేర్కొనఁ బడును.

## పరమాత్ముడు నిర్గుణుడు, సగుణుడు

రూపరస గంధస్పర్శాది జడగుణముల నుండియు, అవిద్యా, అల్పజ్ఞతా, రాగ - ద్వేష- క్లేశాది జీవుని గుణముల నుండియు పరమేశ్వరుడు వేరు. ఈ జడజీవ గుణముల నుండి రహితుడైనందున పరమేశ్వరుడు నిర్గుణుడని జెప్పబడుచున్నాడు. ఇఁకనట్లే సర్వజ్ఞత్వము, పవిత్రత, అనంతబలము, ఆనందము మున్నగు గుణములచే గూడి యున్నందున నతడు సగుణుడనియు బేర్కొనఁబడును.

## ఈశ్వరస్తుతి ప్రార్థనోపాసనములు

శ్రేష్ఠుని స్తుతించుట, ప్రార్థించుట, ఉపాసించుట అనునవి చూడబడుచున్నవి. గుణకర్మ స్వభావాది సత్య వ్యవహారము లందందరికంటె నధికుడగు నతనినే శ్రేష్ఠుడని యందురు. అట్టి శ్రేష్ఠులందందరికంటె సత్యంత శ్రేష్ఠుడగునతనిని పరమేశ్వరుడని యందురు. అతనితో సమానుడు మరొక డెవడును కాలేదు, లేడు, కాబోడు. అతనితో సమానుడెవడు కానపుడు అతనికంటే నధికుడెట్లు కాగలడు ? సత్యము, న్యాయము, దయ, సర్వసామర్థ్యము, సర్వజ్ఞత్వము మున్నగు గుణములు పరమేశ్వరుడు కలిగియున్నట్లు మరే జడ పదార్థములు లేవు. జీవులునులేరు. సత్యమైన పదార్థము యొక్క గుణకర్మ స్వభావములును సత్యములై యుండును. కాన మనుష్యులు పరమేశ్వరుని స్తుతి ప్రార్థనోపాసనముల జేయుటయే సముచితము. అతని కంటె భిన్నునిదికాదు. ఏలనన బ్రహ్మ, విష్ణు, మహాదేవ నామములు గల పూర్వజ్ఞులు, మహాశయులు, విద్వాంసులు, దైత్యులు, దానవులు, నికృష్ట మనుష్యులు, అన్యసాధారణ పురుషులు గూడ పరమేశ్వరుని యందే విశ్వాసముంచి అతనినే. స్తుతించుచు, ప్రార్థించుచు, ఉపాసించుచు నుండిరి. మరొకని గాదు. కాబట్టి మనమం దరము కూడనటులే వర్తించుట యోగ్యము.

## మూడుసార్లు శాంతి పాఠము

శాంతిః, శాంతిః, శాంతిః అని మూడు సార్లు శాంతి పాఠము చేయబడు ప్రయోజనము: ప్రపంచమున త్రివిధ తాపములను దుఃఖములు గలవు. వాని శాంతి అనగా నివృత్తిభావముచే మూడుసార్లు శాంతి పాఠము చేయదగుననుట. ఆ త్రివిధ దుఃఖము లి - మొదటిది ఆధ్యాత్మిక దుఃఖము - ఇది ఆత్మయందును, శరీర మందును అవిద్యా రాగము, ద్వేషము, మూర్ఖత్వము, జ్వరము మున్నగు వాని వలన కలుగును. రెండవది ఆధి భౌతిక దుఃఖము- ఇది శత్రు, వ్యాఘ్ర, సర్పాదుల వలన కలుగును. మూడవది ఆది దైవిక దుఃఖము- ఇది అతివృష్టి, అతిశీతము, అత్యుష్ణత వలనను, మనస్సు యొక్కయు, ఇంద్రియముల యొక్కయు అశాంతి వనను కలుగును.

# గాయత్రీ మంత్ర మాహాత్మ్యము

-చలవాది సోమయ్య

ఋషి :
విశ్వామిత్రుడు, దేవత : సవిత; ఛందస్సు: నిచృద్ గాయత్రి; స్వరము : షడ్జము.

మంత్రము :
ఓం భూర్భువః స్వః తత్సవితుర్వ రేణ్యం భర్గో దేవస్య ధీమహి। ధియోయోనః ప్రచో దయాత్ ॥
-యజు. 36-3,
-ఋ. 3-62-10
-సామ : ఉ.అ.13.అ-4 ఖం-1462మం.

పదవి భాగం :- ఓం, భూః, భువః, స్వః, తత్, సవితుః, వరేణ్యం, భర్గః, దేవస్య, ధీమహి, ధియః, యః, నః, ప్రచోదయాత్ ॥

బాలబాలికలకు చిన్ననాటనే తల్లి దండ్రులు గాయత్రీ మంత్రాన్ని అర్థ సహితంగ ఉపదేశించాలని, పరమేశ్వరుణ్ణి ఉపాసించ డానికి అదే ఉత్తమ వేదమంత్రమని మహర్షి దయానందు డంటాడు.

పూర్వపు మహర్షులు, శ్రీగురు విరజానంద, దయానందాది మహాపురుషులు ఈ గాయత్రీ మంత్రోపాసన చేసే సఫల మనోరథులైనారు.

ఈ మంత్రాన్ని బాలబాలికలు, స్త్రీ పురుషులు, బ్రాహ్మణ శూద్రాది వర్ణస్థులు, సమస్త దేశవాసులు - వారు వీర నడమెందుకు - మానవ మాత్రులందరూ పఠించి స్మరించి, మననంజేసి తరింపవచ్చును. మడి మాల అనే భేధాన్నెంచక సర్వదా, సర్వధా సర్వస్థలాలల్లో ఈ మంత్రాన్ని హృదయంలో ధ్యానింప వచ్చును. అజ్ఞానాన్ని వదలించి జ్ఞాన విజ్ఞానాలను పెంచడంలో గాయత్రీ మంత్రం పరమ గురువు ! రక్షించడంలో ఇది రామబాణం ! సమస్త పాపాలనుండి తరింపజేసి మానవులకు ముక్తిని ప్రసాదించ దంలో ఇది అత్యుత్తమ మంత్ర రాజం. నాలుగు వేదాల్లోని సారభూతమైన మంత్రం గాయత్రీ అని కూడ పెద్దలు చెబుతారు.

ఈ గాయత్రీ మంత్రార్థాన్ని మొదట గ్రహించి ప్రచారం చేసినవాడు విశ్వామిత్ర మహర్షి అంటారు. ఈ మంత్రానికి దేవత అనగా విషయము (Subject matter) సవిత - పరమేశ్వరుడు. ఈ మంత్రం 23 అక్షరములు గల నిచృద్ గాయత్రీ ఛందస్సులో ఉంది. షడ్జమ స్వరం.

**గాయత్రీ మంత్ర శబ్దార్థము :** స్తుతి అర్థానిచ్చే 'గై-గాయ్, శబ్దే' అనే ధాతువుతో 'అవన్' ప్రత్యయము చేర్చడంవలన 'గాయత్రీ' శబ్దము, నిగూఢ భాషణమను అర్థాన్నిచ్చే 'మత్రి - గుప్తభాషణే' అనే ధాతువుతో మంత్ర శబ్దమును సిద్ధమవుతుంది. అంటే గాయత్రీ మంత్రం భగవంతుని స్తుతించడానికి యోగ్య మైనది, నిగూఢ భావాలతో కూడినది అవుతున్నది.

'గాయంతం త్రాయతే ఇతి - గాయత్రీ' - దీనిని జపించువానినిది కాపాడుతుంది కనుక గాయత్రీ అయ్యెనని శతపథ బ్రాహ్మణాది గ్రంథాలు, బృహదారణ్యాకాది ఉపనిషత్తులు గాయత్రీ మంత్ర మహిమను వేనోళ్ళ చాటుతున్నాయి.

**సావిత్రీ మంత్రము, గురు మంత్రము :**ఈ మంత్రానికి గాయత్రీ మంత్రమని, సావిత్రీ మంత్రమని, గురు మంత్రమని కూడ పేర్లున్నాయి. దీనిని స్మరించే వానినిది రక్షిస్తుంది. కనుక గాయత్రీ మంత్రమని, సవితా - సృష్టికర్తయైన పరమేశ్వరుని ఉపా సించడానికి ఉత్తమమైన మంత్ర రాజము గనుక సావిత్రీ మంత్రమని, అందరికంటె గొప్పవాడైన భగవంతుడు సమస్త మానవులకు ప్రథమ గురువుగా ఉండి వారు తరించడానికి వేదముల ద్వారా ఉపదేశించిన మంత్రం గనుక గురు మంత్రమని మరియు మంత్రం చిన్నదైనా మననం చేసేకొలది నిగూఢమైన గొప్ప అర్థాన్నిచ్చేది గనుకనూ ఇది గురు మంత్ర మనబడింది. ఇంతేకాక గురుకులంలో ఉపన యన సంస్కారానంతరం, వేదారంభ సంస్కారంలో ఆచార్యుడు (గురువు) విద్యార్థి (శిష్యుడు)కి మొదట ఉపదేశించే మంత్రము గనుక గాయత్రి గురుమంత్ర మనబడుతుంది.

**గాయత్రీ మంత్రానికి మూడు వేదాల భాష్యం :**

ఈ మంత్రం మూడు వేదాల్లో - యజుర్వేద, ఋగ్వేద, సామవేదాల్లోనూ ఉంది. అయితే యజుర్వేదంలో 'భూర్భువః స్వః' అనే పదాలు అధికంగా మంత్రానికి మొదట్లో ఉన్నాయి. మిగిలిన రెండువేదాల్లో అలా లేదు. మూల మంత్రం మాత్రం మూడు వేదాల్లోనూ సమానంగానే ఉంది. ఈ గాయత్రీ మంత్రానికి మూడూ వేదాల్లో మూడు విధాలుగా యివ్వ బడిన భాష్యకారుల అర్థాన్ని క్రింద యిస్తు న్నాను అర్థభేదాన్ని పాఠకులు గ్రహించగలరు.

"ఓ మానవులార ! (భూః) కర్మకాండ యొక్క విద్య, (భువః) ఉపాసనా కాండ యొక్క విద్య మరియు (స్వః) జ్ఞాన కాండ యొక్క విద్యలను పఠించుటకు సంగ్రహ పూర్వకంగా (యః) ఎవడు (నః) మన (ధియః) ధారణ చేయగల బుద్ధులను (ప్రచోదయాత్) ప్రేరే పించుచున్నాడో ఆ (దేవస్య) కామించుటకు యోగ్యుడు (సవితుః) సమస్త ఐశ్వర్య మును ఇచ్చు పరమేశ్వరుడు (తత్) ఇంద్రియ ములచే గ్రహింపబడుటకు వీలుకానివాడు, పరోక్షంగా ఉన్నవాడు (భర్గః) సమస్త దుఃఖ నాశకుడు, తేజ స్వరూపుడు అయిన పరమేశ్వరుని (ధీమహి) ధ్యానించుడు".

-మహర్షి దయానంద యజుర్వేద భాష్యము.

"ఓ మానవులారా ! (యః) ఎవడు (నః) మన (ధియః) బుద్ధులను (ప్రచోదయాత్) ఉత్తమ గుణ కర్మ స్వభావములలో ప్రేరేపించు చున్నాడో (సవితుః) అతడు సమస్త విశ్వమును ఉత్పన్నం చేసినవాడు, సమస్త ఐశ్వర్యములతో కూడిన స్వామి (దేవస్య) సమస్త ఐశ్వర్య ప్రదాత, ప్రకాశమానుడు, అన్నిటిని ప్రకాశింప జేయువాడు, సర్వత్ర వ్యాపించిన అంతర్యామి (తత్) అతడు (వరేణ్యం) అన్నిటికంటె ఉత్తముడు, పొందుటకు యోగ్యుడు (భర్గః) పాపరూప దుః ఖ మూలమును నశింపజేయు ప్రభావశాలి అయిన ఆ పరమేశ్వరుని (ధీమహి) మన హృదయంలో భరించెదము గాక !"

-మహర్షి దయానంద ఋగ్వేద భాష్యము

(తత్) ఆ (సవితుః) సృష్టికర్త పరమేశ్వరుని (వరేణ్యం) శ్రేష్ఠుని (భర్గః) తేజ స్వరూపుని (దేవన్య) దేవుని (ధీమహి) మనము హృదయమున ధరించుచున్నాము (నః) మన (ధియః) బుద్ధులను (యః) అతడు (ప్రచోద యాత్) సదా సత్కర్మలలో ప్రేరేపించుచున్నాడు.

-ఆచార్య వైద్యనాథ శాస్త్రి సామవేద భాష్యం.

**మూడు మహా వ్యాహృతులు :**

యజుర్వేదంలో గాయత్రీ మంత్రానికి మొదట చేర్చబడిన పదాలు భూః, భువః, స్వః, ఈ మూడింటిని మహా వ్యాహృతులు అంటారు. వ్యాహృతి అంటే వచనము, పలుకు, గూఢార్థాన్ని తెలిపే పదం (a mystic word), ఉపదేశింపబడిన సత్యమని అర్థాలున్నాయి. మహా వ్యాహృతి అంటే పరమేశ్వరుని సత్య స్వరూపాన్ని బాగుగా వర్ణించిన పదాలని యిక్కడ అర్థం ఈ మహా వ్యాహృతులకు అర్థం ముందు యివ్వబడుతుంది.

**గణేశ గాయత్రీ మొ॥వి అవైదికములు :**

గణేశ గాయత్రి, శివ గాయత్రి, విష్ణు గాయత్రి, దేవీ గాయత్రి, నృసింహ గాయత్రి, కృష్ణ గ్యాత్రి, వేంకటేశ్వర గాయత్రి అని ఇలా 24 గురుదేవీ దేవతల పేర్లతో వెలువడిన కల్పిత శ్లోకాలు వేదమంత్రాలు కావు. వేదోక్తమైన ఏకేశ్వరోపాసనను కాదని అవి అవైదికమైన బహుదేవతారాధనను సమర్థిస్తున్నాయని పాఠకులు గుర్తించగలరు.

**గాయత్రీ మహిమను గూర్చి అథర్వ వేదం చెప్పిన విషయం :** మూడు వేదాల్లోనూ పేర్కొనబడిన పై గాయత్రీ మంత్రం ఎంత మహిమాన్వితమైనదో అథర్వవేద మంత్రం మనకు బోధిస్తుంది. చూడండి.

ఓం స్తుతా మయా వరదా వేదమాతా ప్రచోదయంతాం

పావమానీ ద్విజానాం ఆయుః ప్రాణం ప్రజాం పశుం

కీర్తిం ద్రవిణం బ్రహ్మ వర్చసమ్ ।
మహ్యం దత్వా ప్రజత బ్రహ్మలోకమ్ ॥
-అథర్వ. 19-71-1

(ప్రచోదయ అంతాం) 'ప్రచోదయాత్' పదం అంతమందు కలిగి (గాయత్రీ మంత్రంలో 'ప్రచోదయాత్' పదం చివరలో ఉంది) (ద్విజానాం) ద్విజులను - రెండు జన్మలు గలవారిని (తల్లిదండ్రులిచ్చిన జన్మ ఒకటి, గురుకులంలో ఉండి వేదాది శాస్త్రాలను అధ్యయనం చేసి విద్యాబుద్ధులు గ్రహించి జ్ఞానవంతుడై గురుకులం నుండి బయట పడడం రెండవజన్మ) (పావమానీ) పవిత్ర పరచు వేదమాత - నాలుగు వేదాలకు సారభూతమయిన గాయత్రి (ఆయుః) దీర్ఘాయువును (ప్రాణం) ప్రాణము - ఆత్మ బలమును (ప్రజాం) మంచి సంతానమును (పశుం) గోవు మొ॥ పశువులను (కీర్తిం) కీర్తి ప్రతిష్ఠలను (ద్రవిణం) ధనాది ఐశ్వర్యమును (బ్రహ్మ వర్చసమ్) వేదజ్ఞాన ప్రకాశమును, యోగాభ్యాసాదుల ద్వారా పొందబడు బ్రహ్మ వర్చస్సును (మహ్యందత్వా) నాకు యిచ్చి అనంతరం (బ్రహ్మలోకం ప్రజత) బ్రహ్మలోకం - ముక్తి ధామమునకు చేర్చునది యగును గాక ! అట్టి (వరదా వేదమాతా) వరముల నిచ్చు వేదమాత గాయత్రి (స్తుతామయా) నా చేత స్తుతింపబడుచున్నది.

**గాయత్రిలో 27 భగవన్నామాల అర్థం యిమిడి ఉంది :** గాయత్రీ మంత్రం చిన్నదయినా గొప్ప అర్థం ఇందులో యిమిడి ఉంది. దీనిలో 27 భగవన్నామాల అర్థం యిమిడి ఉంది 'ఓం'లో పది భగవన్నామాల అర్థం, దేవస్య - 'దేవ' పదంలో పదినామాల అర్థం. మిగిలిన ఏడు - భూః, భువః, స్వః, తత్, సవితుః, వరేణ్యమ్, భర్గః పదాల అర్థం కలిసి మొత్తం 27 నామాల అర్థం ఇందులో యిమిడి ఉంది.

**'ఓం'లో ఇమిడి ఉన్న విశేషార్థం :** 'తస్య వాచకః ప్రణవః' - యో. ద. 1-27 పరమేశ్వరుని ప్రధాన నామం ఓం. ప్రతి వేదమంత్రం ఓంతో మొదలయి ఉచ్చరించ బడుతుంది. ఓంకారము మాటలురాని మూగవారు కూడ ఉచ్చరించుటకును, స్మరించుటకును అనువైన సరళ భగవన్నామం. నిరంతర ఓంస్మరణం వల్ల సాధకుని ప్రాణములు ఊర్ధ్వగతి చెంది సమాధి స్థితిని పొందడానికి వీలవుతుంది. పరమేశ్వరుని సర్వోత్తమనామమైన ఓంలో అ, ఉ, మ్ అనే మూడక్షరాలు మిళితమై ఉన్నాయి. నోరు పూర్తిగా తెరచి ధ్వనిచేస్తే 'అ' పలుకుతుంది. నోరు సగం మూసి ధ్వచేస్తే 'ఉ' పలుకుతుంది. నోరు పొంతం మూసి ధ్వనిచేస్తే 'మ్' పలుకుతుంది. ఓం శబ్దం పూర్తిగా ఉచ్చరించ డానికి మొదట నోరు తెరవాలి, సగం మూయాలి, క్రమంగా నోరు పొంతం మూయాలి అపుడు ఓం శబ్దం పలుకుతుంది. కనుక అకార, ఉకార, మకారముల మిళితమే 'ఓం' అయింది. ఒక విధంగా చెప్పాలంటే 'అ' మొదలు 'హ' వరకు గల సమస్త ధ్వనికాస్త్రం - ప్రపంచంలోని మనుష్యుల బిన్న భిన్న భాషలు, పశువుల అఱపులు, పక్షుల కిలకిలారాపములు, క్రిమి కీటకాలు చేసే సూక్ష్మ ధ్వనులు అన్నీ ఈ ఓంలో మిళితమై ఉన్నాయి.

ఓంలోని అకారం జగత్ సృష్టికి చిహ్నం. ఉకారం - స్థితికి గుర్తు. మకారం జగత్ లయానికి సంకేతం. ఈ మూడు కలిసిన ఓంకారం జగత్ సృష్టి, స్థితి, లయాలకు కర్త అయిన పరమేశ్వరుని ఉత్తమ నామమయింది.

ఓంలోని అకారం - జాగ్రదవస్థకు, ఉకారము - స్వప్నావస్థకు, మకారం - సుషుప్తి అవస్థకు, ఈ మూడూ కలిసిన ఓంకారం సమాధి అవస్థకు సంకేతాలు.

ఓంకార గర్భితమైన ఈ 'అ'కార 'ఉ'కార 'మ'కారాలకు ఒక్కొక్కదానికి మూడేసి భగవన్నామాలున్నట్లు వేదాది సత్యశాస్త్రాలు స్పష్టంగా వ్యాఖ్యానించినాయని మహర్షి దయానందులు సత్యార్థ ప్రకాశం మొదటి సముల్లాసంలో పేర్కొన్నాడు. 'అ'కారము - విరాట్, అగ్ని, విశ్వుడు మొ॥ నామాలను, 'ఉ'కారము - హిరణ్య గర్భ, వాయు, తైజసాది నామాలను, 'మ'కారం - ఈశ్వర, ఆదిత్య, ప్రాజ్ఞాది భగవన్నా మములను తెల్పుతున్నాయి. అకార, ఉకార, మకారాలకున్న తొమ్మిది నామార్థాలు. ఓంకారమున కున్న ప్రత్యేక అర్థం కలిసి మొత్తం పది భగవన్నామాల అర్థం ఓంలో ఇమిడి ఉంది.

**యజ్ఞోపవీతం ఓంకార బోధకం :** యజ్ఞోపవీతం (జంధ్యం) ఓంకార బోధక మనవచ్చును. యజ్ఞోపవీతంలో 3 పెద్ద పోగులుంటాయి. అవి అకార, ఉకార, మకారములకు గుర్తు. ఈ పెద్ద పోగులలో ఒక్కొక్కదానికి మళ్ళీ మూడు సన్నని దారాలుంటాయి మొత్తం యజ్ఞోపవీతంలో మూడుమూళ్ళు తొమ్మిది సన్నని దారాలుంటాయి. ఈ తొమ్మిది సన్నని దారాలు అకార, ఉకార, మకారాలకు గల 9 భగవన్నామాలకు సంకేతం. యజ్ఞోపవీతం లోని మూడు పెద్దపోగులను కలిపే ముడి అకార ఉకార మకారాలను గల 9 భగవన్నామాలకు సంకేతం. యజ్ఞోపవీతం లోని మూడు పెద్దపోగులను కలిపే ముడి అకార ఉకార మకారాలను సమన్వయ పరచు

ఓంకారమనవచ్చును. ఇలా యజ్ఞోపవీతం ఓంకార బోధకమనవచ్చును.

ఇక గాయత్రీ మంత్రంలోని దేవస్య – దేవ శబ్దంలో కూడ 10 నామార్థాలున్నాయి. 'దేవ' శబ్దం – 'దివు' క్రీడా, విజిగీష వ్యవహార ద్యుతిస్తుతి మోదమద స్వప్న కాంతి గతిషు, అనే ధాతువు నుండి ఏర్పడింది. ఈ ధాతువు లోని పది పదాలు పది భగవన్నామాల అర్థాన్ని స్తున్నాయి. ఓంకారంలోని పది నామార్థాలకు, దేవశబ్దంలోని పది నామాలకు అర్థం క్రింద వరుసగా యిస్తున్నాను.

1) ఓం – (అవతీత్యోమ్) జగత్తును రక్షించువాడు గనుక భగవంతుడు ఓంపద వాచ్యుడు.

**అకారములోని 3 నామాలు :**

2) విరాట్ – వివిధ – బహు ప్రకారమగు జగత్తును ప్రకాపరచుటవలన అతడు విరాట్.

3) అగ్ని – అతడు జ్ఞాన స్వరూపుడు, సర్వజ్ఞుడు, తెలియుటకు పొందుటకు పూజింప బడుటకును యోగ్యుడు.

4) విశ్వడు – అతనియందు ఆకాశాది సమస్త భూతములు ప్రవేశించుచున్నవి. లేక అతడు వీనియందు వ్యాప్తుడై ప్రవిష్టుడగు చున్నాడు గనుక పరమేశ్వరుడు విశ్వుడు.

**ఉకారములోని 3 నామాలు :**

5) హిరణ్యగర్భుడు : అతనియందు సూర్యాది తేజోవంతములగు లోకములు ఉత్పన్నమై అతని ఆధారమందుండును. లేక అతడు సూర్యాది లేజ స్వరూప పదార్థముల గర్భము అనగా ఉత్పత్తి స్థానము, నివాసము.

6) వాయువు – అతడు చరాచర జగత్తును ధరించి జీవింపజేసి లయింప జేయువాడును, బలవంతుల కంటె బలవంతుడు అగుటచే వాయువు.

7) తైజసుడు – తాను స్వయం ప్రకాశకుడై సూర్యాది తేజోవంతములగు లోకములను ప్రకాశపరచు వాడగుటచే భగవంతుడు తైజసుడు.

**మకారములోని 3 నామములు :**

8) ఈశ్వరుడు – అతనికి సత్యవిచారశీల జ్ఞానమును, అనంత ఐశ్వర్యమును కలదు గనుక ఈశ్వరుడు.

9) ఆదిత్యుడు – ఎవని కెన్నటికిని వినాశముకలుగదో అతడు ఆదిత్యుడు.

10) ప్రాజ్ఞుడు – అతడు నిర్భ్రాంతుడను, జ్ఞాన యుక్తుడును, సమస్త చరాచర లోక వ్యవహారమును ఉన్నదున్నట్లు తెలిసికొను వాడును కనుక ప్రాజ్ఞుడు.

**దేవ శబ్దంలోని పది నామార్థాలు :**

11) క్రీడా – శుద్ధమగు జగత్తును క్రీడింప జేయువాడు, తన స్వరూపమందు తానే ఆనందముతో క్రీడించువాడు, లేక పరసహాయము లేక తన సహజ స్వభావముచే క్రీడవలె సమస్త జగత్తును చేయువాడు లేక సమస్త క్రీడలకు ఆధారమగువాడు దేవుడు.

12) విజిగీషా – ధార్మికులు జయింప వలయునను యిచ్ఛగలవాడు. అందఱను జయించువాడు తాను అజేయుడు (జయింప శక్యము కానివాడు)

13) వ్యవహార – అన్ని ప్రయత్నములకు సాధన ఉపసాధనముల నిచ్చువాడు. న్యాయ అన్యాయ రూప వ్యవహారములను తెలియు వాడును, ఉపదేష్టయు కనుక అతడు దేవుడు.

14) ద్యుతి – స్వయం ప్రకాశ రూపుడును అన్నిటికి ప్రకాశకుడును అగుటచే అతడు ద్యుతి.

15) స్తుతి – ఎల్లర ప్రశంసకు యోగ్యుడు నిందింప తగనివాడు.

16) మోద – తాను ఆనంద స్వరూపుడై ఇతరులకు ఆనందము నిచ్చువాడు, దుఃఖము లేశమును లేనివాడు.

17) మద – మదోన్మత్తులను తాడించు వాడు, సదాహర్షితుడు, శోకరహితుడు, ఇతరులను హర్షింప – సంతోషింప జేయు వాడు. దుఃఖముల నుండి దూరము చేయు వాడు.

18) స్వప్న – అందఱి శయ నార్థము రాత్రిని, ప్రలయమును చేయువాడు, ప్రలయ సమయమున అవ్యక్తమందు – ప్రకృతియందు సమస్త జీవులను నిద్రింపజేయువాడు.

19) కాంతి – కామించుటకు – కోరుటకు యోగ్యుడు, సత్యకాముడు, శిష్టుల కామము నకు లక్ష్యమగువాడు.

20) గతి – జ్ఞాన స్వరూపడగుటచే గతి. అన్నిటియందును వ్యాప్తుడై, తెలియుటకు యోగ్యుడగువాడు గనుక భగవంతుడు గతి.

**గాయత్రీ మంత్రంలోని మిగిలిన 7 నామాలకు అర్థం :**

21) భూః – భూత భవిష్యత్ వర్తమాన ములను మూడు కాలాల్లో నిరంతరం ఉండే వాడు. సమస్త ప్రాణులను చేష్టింపజేయు ప్రాణశక్తి, ప్రాణాధారుడు.

22) భువః – ముముక్షువులకు (మోక్షం కోరేవారికి), ముక్తలకు, భగవద్భక్తులకు, ధర్మాత్ములకు దుఃఖం తొలగించువాడు, తాను స్వయంగా దుఃఖ రహితుడు.

23) స్వః – ప్రాణాది సకల జగత్తు నందును వ్యాపించి వానిని చేష్టింపజేయు వాడు ఆనంద స్వరూపుడు, తనను ఉపాసించు వారికి ఆనందాన్నిచ్చేవాడు.

24) తత్ – ఇంద్రియాలకు అందక పరోక్షంగా ఉండేవాడు. దిగంతములవరకు వ్యాపించినవాడు.

25) సవితః – సమస్త జగదుత్పాదకుడు. సంపూర్ణ ఐశ్వర్యశాలి.

26) వరేణ్యమ్ – అన్నింటి కంటె ఉత్త ముడు, ప్రేమింపదగినవాడు పొందుటకు యోగ్యుడు.

27) భర్గః – పాపరూప దుఃఖ మూలము లను నశింపజేయు ప్రభావశాలి, తేజస్వరూ పుడు, ఉపద్రవము – కష్టము – హాని లేనివాడు, పాప రహితుడు, నిర్గుణుడు, శుద్ధుడు, సకల దోష రహితుడు పక్వం – పూర్ణుడు, పరమార్థ విజ్ఞాన స్వరూపుడు గనుక అతడు భర్గః.

ఇటువంటి గుణ కర్మ స్వభావాలు కలిగిన ఆ పరమేశ్వరుణ్ణి మేము నిత్యం మా హృదయాల్లో ధ్యానిస్తాము. ఆ పరమేశ్వరుడు మా బుద్ధలను వికసింపజేసి – మా జ్ఞానాన్ని, ధారణ శక్తిని పెంచి మేము సదా మా ఉన్నతి కనుగుణమైన సత్కర్మలను – లోకోపకారక సత్కర్మలను ఆచరించి పరమ పురుషార్థమైన మోక్షమును పొందునట్లు అనుగ్రహించుగాక అని ఈ గాయత్రీ మంత్రంలో భగవంతుని ప్రార్థించడం జరుగుతుంది.







ఆధునిక యాంత్రిక యుగములో విద్యార్థుల నైతిక విలువలను పెంపొందించడానికి పండితుల ద్వారా శిశు నుండి ఏడవ తరగతి వరకు పాఠ్యప్రణాళికను రూపొందించడం జరిగినది. ఈ పాఠ్యప్రణాళిక ద్వారా విద్యార్థుల బౌద్ధిక వికాసాన్ని మరియు వైదిక సంస్కృతి యొక్క ఔన్నత్యాన్ని కోరుకుంటూ ఆచరణాత్మక నిర్మాణం కొరకు

శ్రీ పండిత విశ్వమిత్ర గారు మరియు ప్రొ॥ విఠల్ రావు ఆర్య గారు రచించిన

**"మనుర్భవ"** పుస్తకములను (1-4 భాగాలను)

ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ ద్వారా సప్తమ ముద్రణ చేయించి దీపావళి పర్వదినమున ఆవిష్కరణ సభాధ్యక్షుల ద్వారా చేయబడినది.

## ఈ సందర్భమున ఈ రెండు పుస్తకాలకు 20 శాతం తగ్గింపు మకరసంక్రాంతి వరకు ఇవ్వడం జరుగుతున్నది. కావున జనులు అధిక సంఖ్యలో ఈ సదవకాశాన్ని సద్వినియోగ పరచుకొనగలరు.

Dateof Publication 2nd & 17th of every Month, Date of posting 3rd & 18th of every month
आर्य जीवन 18-11-2018 Registered-Reg. No. HD/783/2018-20 RNI No. 52990/93

To,

ఆర్య జీవన్
హిందీ - తెలుగు ద్విభాషా పక్ష పత్రిక
Editor : **Vithal Rao Arya**, M.Sc. LL.B., Sahityaratna
Arya Prathinidhi Sabha AP-Telangana, Sultan Bazar, Hyderabad-95.
Phone No. 040-24753827, 66758707, Fax : 040-24557946
Annual subscription Rs. 250/- సంపాదకులు - విఠల్ రావు, మంత్రి సభ

# महर्षि दयानंद सरस्वती का 135वाँ निर्वाण दिवस मनाया गया

**हैदराबाद, 8 नवंबर-(मिलाप ब्यूरो)**
आर्य प्रतिनिधि सभा, सुल्तान बाज़ार के तत्वावधान में महर्षि दयानंद सरस्वती का 135वाँ निर्वाण दिवस मनाया गया।

पर्व यज्ञ के साथ निर्वाण दिवस कार्यक्रम का शुभारंभ हुआ। यज्ञवेदी पर सभा के प्रधान ठा. लक्ष्मण सिंह, उप-प्रधान पं. हरिकिशन वेदालंकार, आचार्य वेदश्रवा एवं आचार्य अरविंद शास्त्री आसीन हुए। यज्ञ के उपरांत उप-मंत्री रामचंद्र कुमार, जयव्रत एवं डॉ. वीरेन्द्र कुमार ने प्रभु भक्ति एवं महर्षि दयानंद के प्रशस्ति गीतों का गायन किया। इसके बाद ठा. लक्ष्मण सिंह की अध्यक्षता में निर्वाण दिवस पर आधारित सभा हुई। इसमें आचार्य विश्वश्रवा, अरविंद शास्त्री, जगन्मोहन ने महर्षि दयानंद के जीवन पर प्रकाश डाला।

अवसर पर सार्वदेशिक आंध्र प्रादेशिक सभा, दिल्ली एवं प्रांतीय सभा के महामंत्री विट्ठल राव आर्य ने अपने संबोधन में केंद्र सरकार से माँग की कि भारतीय समाज की पारिवारिक व्यवस्था को तोड़ने वाले प्रयत्नों को रोकना चाहिए। लक्ष्मण सिंह आर्य ने अध्यक्षीय भाषण में कहा कि महर्षि दयानंद वेदोद्धारक महापुरुष थे। वैदिक धर्म के प्रचार-प्रसार के लिए उन्होंने अनुपम वैदिक साहित्य का सृजन किया। आर्य समाज के नियमों के माध्यम से वेद को पढ़ने-पढ़ाने, सुनने-सुनाने, सत्य को ग्रहण करने और असत्य को छोड़ने की प्रेरणा दी। भारतीय स्वतंत्रता आंदोलन के वे प्रथम उद्घोषक थे। अंत में विट्ठल राव आर्य ने छात्रोपयोगी नैतिक शिक्षा की पुस्तकों 'मनुर्भव भाग-1 और 2' का लोकार्पण किया। यह पुस्तकें प्राथमिक शिक्षा से 7वीं तक पाठ्यक्रम में शामिल हैं। इसके





लेखक पं. विश्व मित्र एवं विट्ठल राव आर्य हैं। सभा का संचालन पं. हरिकिशन वेदालंकार ने किया। कार्यक्रम में क्रांति कुमार कोरटकर, आर. सत्यनारायण रेड्डी सहित विभिन्न आर्य समाजों के पदाधिकारी, कार्यकर्ता एवं अन्य लोग उपस्थित थे।

THE VIEWS & THE NEWS PUBLISHED IN THIS ISSUE MAY NOT NECESSARILY BE AGREEABLE TO THE EDITOR
*Editor :* Vithal Rao Arya • Email : acharyavithal@gmail.com, Mobile : 09849560691
సంపాదకులు : శ్రీ విఠల్‌రావు మంత్రి సభ, ఆర్యప్రతినిధి సభ ఆ.ప్ర.-తెలంగాణ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్-95. Ph: 040-24753827, Email : acharyavithal@gmail.com
संपादक : श्री विट्ठलराव मंत्री सभा ने सभा की ओर से आकृति प्रिन्टर्स में मुद्रित करवा कर प्रकाशित किया ।
प्रकाशकः आर्य प्रतिनिधि सभा आं.प्र.-तेलंगाना, सुल्तान बाज़ार, हैदराबाद तेलंगाना-95.